## 378. కేదారగౌళ - అది

రాముని మరవకవే ఓ! మనసా ||రా||

రాముని యాగముఁగాచిన పాప వి -
రాముని సద్గుణ ధాముని సీతా ||రా||

ధీరుని దైత్యవిదారుని లోకా-ధారుని వంశోద్ధారునిసీతా ||రా||

ధ్యేయుని మునిజనగేయుని ఘననిభ - కాయుని
దేవరాయుని సీతా ||రా||

వాసవ హృదయ నివాసుని బహురవి
భాసుని శుభకరవేసుని సీతా ||రా||

గీతప్రియుని విధాతనుతుని కం
జాత బంధుకుల జాతుని సీతా ||రా||

ఈ జగతిని అవ్యాజమున ఆప్త స
మాజమును బ్రోచు జగత్పతిని సీతా ||రా||

దానవ హరు నీశాన వినుతుని స
దా నరోత్తముల మాన్యరక్షకుని ||రా||

శోభనదుని, గిరిజా బాహుని దురి
తేభహరుని బహు ప్రభావుని సదా ||రా||

శీలిని సద్గుణ శాలిని ఘనుని క -
పాలినుతుని వనమాలిని సీతా ||రా||

శ్రీగురు చరణము లే గతియనిన స
దాగతిజ హితుని త్యాగరాజనుతుని ||రా||

శోభనదుని = శుభముల నిచ్చువానిని గిరిజాబాహుని = పార్వతికి తోడ బుట్టినవాడు. దురితేభహరుని = పాపము లనెడి ఏనుగులకు సింహ్వము వంటివానిని. సదాగతిజహితుని = వాయు కుమారునికి హితుడైనవాని.

Scanned with CamScanner